క్లుప్తంగా

హ్యాండ్లూమ్, హ్యాండీక్రాఫ్ట్ మేళాకు విశేష స్పందన



మేళాలో కొనుగోలుదారులు

వనస్థలిపురం: హుడా కమ్యూనిటీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ ఎక్స్‌పో (ఎగ్జిబిషన్ అండ్ సేల్) కు విశేష స్పందన వస్తోంది. పేరొందిన మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, డిజైనర్, కాంతావర్క్, హ్యాండ్ బ్లాక్, ప్రింటెడ్, లినెన్, కలంకారి, బెంగాల్ కాటన్, లక్నో చికాన్, బనారస్ చీరలు, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ బ్లౌజెస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జ్యువెలరీ, జైపూర్ బెడ్‌షీట్స్, కొండపల్లి బొమ్మలు, గాజులు, బ్యాగులు, చెప్పులు తదితర ఉత్పత్తులు తక్కువ ధరలకే అందుబాటులో ఉన్నాయని నిర్వాహకుడు అక్బర్ అలీ తెలిపారు. ఈ అవకాశం కొద్దిరోజులు మాత్రమే ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

నేడు ఉచిత కార్డియాలజీ వైద్య శిబిరం

చైతన్యపురి: దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయం రెండో అంతస్తులో ఆదివారం ఉదయం 9.30 నుంచి ఉచిత కార్డియాలజీ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ బీవీ.శ్యాంకుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎల్‌బీనగర్ గ్లినీగల్స్ అవేర్ ఆసుపత్రికి చెందిన గుండె వైద్య నిపుణుడు డాక్టర్ రాజీవ్ గార్గ్ పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. అవసరమైన వారికి ఈసీజీ, 2డీ ఏకో పరీక్షలు చేసి మందులు, విటమిన్ మాత్రలు అందిస్తారని తెలిపారు.

జగద్గురు ఆది శంకరాచార్య జయంతి మహోత్సవం

లింగోజిగూడ: జగద్గురు ఆది శంకరాచార్య జయంతి మహోత్సవాన్ని ఆది శంకరాచార్య భక్త సమాజం, తత్వం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బంగారయ శర్మ అధ్యక్షతన శనివారం బైరామల్‌గూడలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య చైర్మన్ వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ, అధ్యక్షుడు మోత్కురి రామేశ్వరరావు, హైదరాబాద్ అధ్యక్షుడు మునిపల్లె శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాస్కరమూర్తి, రఘునందన్, శశిధర్, గాతా మూర్తి, గంటి నగేశ్, మంగు రాఘవరావు, నవీన్‌కుమార్, నండూరి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నాగోలు: చెరుకు శంకరయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాగోల్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆ ట్రస్ట్ చైర్మన్ ప్రవీణ్‌కుమార్ గౌడ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిరోజు మజ్జిగ, వాటర్ అందుబాటులో ఉంటాయన్నారు. చెరుకు ప్రశాంత్ గౌడ్, శివ కుమార్ గౌడ్, గణేశ్ గౌడ్, పల్లె సీతారాములు, రావుల రాజు గౌడ్, కందికంటి యెత్తేశ్, వెంకటేశ్ గౌడ్, నవనీత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

నాగోలు: కొత్తపేట డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ శనివారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. త్వరలోనే జీహెచ్‌ఎంసీ కొత్తపేట డివిజన్‌లో పర్యటించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారని ఆయన తెలిపారు.

జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు..

లింగోజిగూడ: డివిజన్ పరిధిలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జీహెచ్‌ఎంసీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌ను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని కమిషనర్ హామీచ్చినట్లు రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.

పార్కింగ్ టెండర్లు పిలవండి

జీహెచ్‌ఎంసీకి హైకోర్టు ఆదేశం

చంచల్‌గూడ: మాదన్నపేట మార్కెట్‌లో పార్కింగ్ టెండర్ల ప్రక్రియను 4 వారాల్లో పూర్తి చేయాలని రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. సంఘం అధ్యక్షుడు రమేశ్ (పిటిషనర్) తెలిపిన వివరాల ప్రకారం.. మాదన్నపేట కూరగాయల మార్కెట్‌లో 2016 నుంచి శ్రీ వేంకటేశ్వర సైకిల్ స్టాండ్ పేరుతో జీహెచ్‌ఎంసీ చట్టాలకు విరుద్ధంగా భారీ మొత్తంలో పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు. దీంతో ఆకు కూరల వ్యాపారులు, రైతుల సంక్షేమ సంఘం తరఫున హైకోర్టును ఆశ్రయించారు. గతంలో పిటిషనర్ జీహెచ్‌ఎంసీకి ఇచ్చిన వినతిపత్రాన్ని పరిగణలోకి తీసుకుని మార్కెట్‌లో పార్కింగ్ టెండర్లను పిలిచి ఈనెల 20 వరకు పూర్తి చేయాలని హైకోర్టు జీహెచ్‌ఎంసీని ఆదేశించింది.

వైభవంగా అష్టలక్ష్మి రథోత్సవం

వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన కళాకారులు

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



రథోత్సవంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు



పాల్గొన్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద



డోలు వాయిస్తున్న కళాకారులు

దిల్‌సుఖ్‌నగర్: ఆర్కేపురం డివిజన్ పరిధిలోని వాసవీకాలనీలో గల అష్టలక్ష్మి ఆలయంలో 29వ (ఏకోనత్రింషత్) ఇష్టి సహిత బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం రాత్రి సింహ వాహన సేవ, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులతో రథోత్సవాన్ని వాసవీకాలనీ, టెలిఫోన్‌కాలనీ, మార్గదర్శి కాలనీల గుండా ఊరేగించారు. శనివారం ఆలయంలో సుదర్శన ఇష్టి, కల్పవృక్ష వాహన సేవ, చక్ర తీర్థోత్సవం, శ్రీ పుష్ప యాగం నిర్వహించారు. మహారాష్ట్ర నుంచి వచ్చిన మహిళా వాయిద్యాకారులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద పాల్గొన్నారు. ప్రధాన అర్చకుడు లక్ష్మీ నరసింహాచార్యులు ఆధ్వర్యంలో పూజలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ సోమ సురేశ్ కుమార్, ఫౌండర్ చైర్మన్ గౌరిశెట్టి చంద్రశేఖర్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి గంప జగన్, కోశాధికారి అయిత అంజయ్య, కమిటీ సభ్యులు దాచేపల్లి శ్రీనివాసు, గౌరిశెట్టి అరుణ్ కుమార్, ఉమాపతిరావు, సుదర్శన్, గ్రంధి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రమశక్తి అవార్డు గ్రహీతకు సన్మానం

మన్సూరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మేడే వేడుకల్లో భాగంగా మన్సూరాబాద్ డివిజన్ శ్రీరామ్ నగర్‌కాలనీకి చెందిన ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కసిరెడ్డి జగన్మోహన్‌రెడ్డికి శ్రమశక్తి అవార్డు దక్కింది. దీంతో మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి శనివారం జగ్మోహన్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొప్పుల ఉపేందర్‌రెడ్డి, కాలనీవాసులు గంజి సత్తయ్య, లక్ష్మీనర్సింహ, పద్మారావు, నర్సింహారావు, సాయినాథ్, రాంచంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

చైతన్యపురి: న్యూఇందిరానగర్ కాలనీకి చెందిన సిద్ధు పేగు సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నాడు. అయితే బిల్లు చెల్లించేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో కటుంబ సభ్యులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన దవాఖానా బిల్లులతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించారు. దీంతో రూ. 60 వేలు మంజూరు కాగా, ఎమ్మెల్యే బాధితుడి అల్లుడు శివకు శనివారం చెక్కును అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, రవిముదిరాజ్, నరేశ్, రామకృష్ణ, యాదగిరి పాల్గొన్నారు.

‘పది’ ఫలితాల్లో శ్రీసరస్వతి ఉన్నత పాఠశాల విద్యార్థుల సత్తా



విద్యార్థులను అభినందిస్తున్న నిర్వాహకులు

చంపాపేట: కర్మన్‌ఘాట్ శ్రీసరస్వతి ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ లెక్కల కృష్ణారెడ్డి హాజరై విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు, అందించి శాలువాలతో సన్మానించి అభినందించారు. అనంతరం మాట్లాడుతూ.. గుర్రం సాయిదత్తు 576, జాహ్నవి 575, భార్గవి 574, స్ఫూర్తి 567, లౌకిక 564, అన్విక 556, దివ్యశ్రీ 553 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. మొత్తం 30 విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 500 నుంచి 600 మార్కులలోపు 13 విద్యార్థులు, 400 నుంచి 500 లోపు 17 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ లలితారెడ్డి, హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు శివప్రసాద్, వినయ్ కుమార్, నర్సింహ, గీతాంజలి, విద్యాబూచి తదితరులు పాల్గొన్నారు.

శిలా ఫలకం ధ్వంసం చేసినవారిపై చర్యలు తీసుకోవాలి

వనస్థలిపురం: ఎన్జీవోస్‌కాలనీలో గ్రంథాలయ శంకుస్థాపన శిలా ఫలకాన్ని ధ్వంసం చేసిన బీఎన్‌రెడ్డినగర్, చంపాపేట కార్పొరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి, వంగా మధుసూదన్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా (అర్బన్) బీజేపీ అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్‌ఎస్ నాయకులు శనివారం వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌కు వినతి పత్రం ఇచ్చారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్, నాయకులు శ్రీధర్ గౌడ్, రవి ముదిరాజ్, మల్లేశ్‌గౌడ్, సతీశ్‌చౌదరి, రాఘవేందర్‌రావు, మనోజ్‌కుమార్, దయాకర్, శివశంకర్, సుధాకర్ యాదవ్, శశిధర్‌రెడ్డి, ఆనంద్‌రాజ్, మధుసూదన్‌రెడ్డి, రాంబాబు, రాజు, అర్షద్, జుబేర్, రషీద్ పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు సహకరించాలి

హస్తినాపురం: గ్రీన్‌ల్యాండ్ కాలనీ నుంచి నందనపురి కాలనీ వరకు హైటెన్షన్ లైన్ కింద రోడ్డు విస్తరణకు సహకరించాలని కోరుతూ కాలనీ రెసిడెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం బీజేపీ సీనియర్ నేత సామ రంగారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. 50 ఫీట్ల రోడ్డుతో కాలనీ లే-అవుట్ చేశారని, ప్రస్తుతం 16 ఫీట్ల రోడ్డు ఉండడంతో సమస్యలు ఎదురవుతున్నాయని వివరించారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి కాలనీ రోడ్డును విస్తరించేందుకు సహరించాలని కోరినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ధర్మారెడ్డి, వెంకట్‌రావు, హరిలాల్, శ్రీనివాస్‌రెడ్డి, మధు, బుచ్చయ్య, శ్రీనివాస్‌గౌడ్, రవికుమార్, గోపాల్‌శెట్టి, ధనంజయ్య, అశోక్‌కుమార్‌గౌడ్, చంద్రశేఖర్‌రావు, నవీన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ వ్యవస్థాపక దినోత్సవం

మన్సూరాబాద్: హయత్‌నగర్ మండలకేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ వ్యవస్థాపక దినోత్సవ వేడులను శనివారం ఘనంగా నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి కామ్రేడ్ శేషరాజుపల్లి శ్రీదేవి ముఖ్యఅతిథిగా హాజరై ఏఐవైఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువత మతతత్వ విద్వేషాల నిర్మూలనకు నడుం బిగించాలన్నారు. విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు వీరన్న, మర్రి శోభన్, వెంకట్, గంగరాజు, పరశురాం, యాకన్న, అశోక్, గణేశ్, సరిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో కార్పొరేటర్, అధికారుల పర్యటన

సైదాబాద్: సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ జీహెచ్‌ఎంసీ, ట్రాన్స్‌కో అధికారులతో కలిసి రెవెన్యూ బోర్డ్ కాలనీ, వెంకటాద్రినగర్ కాలనీల్లో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ బోర్డ్ కాలనీ పార్క్ వద్దనున్న ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కేబుల్స్‌ను సరి చేయాలని ట్రాన్స్‌కో అధికారులకు సూచించారు. అలాగే కాలనీ కమ్యూనిటీ హాల్‌ను పరిశీలించి హాల్‌కు మరమ్మతులు చేయించాలని అధికారులను కోరారు. తిరుమలహిల్స్ కాలనీలో వాటర్ లీకేజీలు అరికట్టాలని సూచించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏడీఈ వినోద్‌రెడ్డి, ఏఈ శ్రీనివాస్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

డీసీకి ఏఐటీయూసీ సమ్మె నోటీసు

హయత్‌నగర్: ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులు పాల్గొనేందుకు వీలుగా ఏఐటీయూసీ నాయకులు జీహెచ్‌ఎంసీ హయత్‌నగర్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్యకు శనివారం నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షుడు సామిడి శేఖర్‌రెడ్డి, అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రమావత్ సక్రూ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ప్రతి నెల 5 లోగా జీతాలు చెల్లించాలని పర్మినెంట్ ఉద్యోగుల లాగే అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాతరాజు నర్సింహ, బోయిపల్లి రాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాదన్నపేట ఇన్‌స్పెక్టర్‌గా ఆంజనేయులు



చంచల్‌గూడ: మాదన్నపేట పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పి.ఆంజనేయులు బదిలీపై వచ్చారు. ఆయన ఇంతకుముందు మలక్‌పేట పీఎస్‌లో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తించారు. 2009లో ఎస్‌ఐగా ఉద్యోగంలో చేరిన ఆయన పలు జిల్లాలోనూ పని చేశారు. 2019లో సీఐగా ఉద్యోగోన్నతి వచ్చింది.

ముగిసిన 'వీబీఎస్'

మలక్‌పేట: అక్బర్‌బాగ్ డివిజన్ ఆంధ్రాకాలనీలోని హోరేబు ఆరాధన మందిరంలో గత నెల 22 న ప్రారంభమైన విరామ బైబిల్ పాఠశాల (వీబీఎస్) శనివారం ముగిసింది. ఈ సందర్భంగా చిన్నపిల్లలు తలకు కిరీటాలు ధరించి బైబిల్ వ్యాక్యాలతో కూడిన ప్లకార్డులు పట్టుకుని పురవీధుల్లో ఆట, పాటలతో యేసుప్రభును స్తుతిస్తూ ప్రదర్శన నిర్వహించారు. బైబిల్ పాఠాలపై నిర్వహించిన పరీక్షల్లో విజేతలైనవారికి హోరేబు చర్చి పాస్టర్ బ్రదర్ గడ్డం మోజెస్ పాస్టర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చర్చి పెద్దలు రమేశ్, ప్రసాద్ రావు, రాజు, కొర్నేలియస్, బాధ్యులు, పరిచారకులు, యువకులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటాలకు పాలాభిషేకం



ఎల్‌బీనగర్ రింగ్‌రోడ్డులో..



చంపాపేట చౌరస్తాలో ..

చైతన్యపురి: జనగణనతో పాటు కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంపై గడ్డిఅన్నారం డివిజన్ బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు బొమ్మరాజు సందీప్, ప్రధాన కార్యదర్శి శ్రవణ్‌గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి పాల్గొని పీఅండ్‌టీ కాలనీ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి శనివారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చిలుకూరు రాంరెడ్డి, మాజీ కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి, నాయకులు మురళి, శ్రీధర్‌రెడ్డి, వికాస్ చారి, వెంకటేశ్‌చారి, మధుసూదన్‌రెడ్డి, నర్సింగ్, సిరిరెడ్డి, భీష్మాచారి, సునీల్, హరీష్, సంతోష్ నాయక్, దినేష్, టింకు, గరీశ్, రాము పాల్గొన్నారు.

ఎల్‌బీనగర్ రింగ్‌రోడ్డులో..

మన్సూరాబాద్: ఎల్‌బీనగర్ రింగ్‌రోడ్డులో బీజేపీ నేతలు పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి శనివారం పాలాభిషేకం చేశారు. రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, వంగ మధుసూదన్‌రెడ్డి, ప్రేమ్‌మహేందర్‌రెడ్డి, నాయకులు పాతూరి శ్రీధర్‌గౌడ్, బొంగు రఘుగౌడ్, అంబాల మల్లేశ్, చిల్కూరి మాధవి, కర్నాటి మాధవి తదితరులు పాల్గొన్నారు.

చంపాపేట చౌరస్తాలో..

చంపాపేట: చంపాపేట చౌరస్తాలో బీజేపీ నాయకుడు పాశం శ్రీశైలం ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బీజేవైఎం ఎగ్జిక్యూటివ్ సభ్యుడు సిల్వేరి అనిల్‌కుమార్, సీనియర్ నాయకులు టింగ్లికర్ రాజేశ్, రాంపురం శ్రీనివాస్, అంజి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

‘ప్రొటోకాల్ పాటించకుండా ఎంపీని అవమానించారు’



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

వనస్థలిపురం: ఎన్జీవోస్‌కాలనీలో గురువారం జరిగిన గ్రంథాలయ భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో అధికారులు ప్రొటోకాల్ పాటించకుండా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను అవమానించారని బీజేపీ నాయకులు ఆరోపించారు. వనస్థలిపురం సచివాలయనగర్‌లోని శ్రీ కన్వెన్షన్ హాల్‌లో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు కొంతం నవకిశోర్‌రెడ్డి, తదితరులు మాట్లాడుతూ.. శిలాఫలకంపై ఎమ్మెల్యే, గ్రంథాలయ చైర్మన్ పేర్లను పెద్ద అక్షరాలతో రాయించి, ఎంపీ పేరును చిన్న అక్షరాలతో రాయించారని ఈ విషయమై బీజేపీ నాయకులు గ్రంథాలయ సంస్థ అధికారులను ప్రశ్నిస్తే సరైన సమాధానం రాలేదన్నారు. దీంతో నాయకులు ఆగ్రహించి శిలా ఫలకాన్ని ధ్వంసం చేశారని అన్నారు. గతంలో మన్సూరాబాద్‌లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పేరులేదని షటిల్ కోర్టు శిలాఫలకాన్ని బీఆర్‌ఎస్ నాయకులు ధ్వంసం చేయలేదా..? అని వారు ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ నాయకులు కార్పొరేటర్ లచ్చిరెడ్డి, తదితరులు బీజేపీ నాయకులపై విమర్శలు చేస్తే సహించేది లేదని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీధర్ రావు, విష్ణువర్ధన్‌రావు, సురేశ్‌కుమార్, సుధీర్, గౌరీశంకర్, మహేందర్‌రెడ్డి, కామేశ్, శంకర్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, కిశోర్, శరత్, విజయ్, చందు, మురళి, రమేశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను పరిరక్షించండి



తహసీల్దార్‌తో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్

సైదాబాద్: మండల పరిధిలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ అధికారులు పరిరక్షించాలని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కోట్ల శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులతో కలిసి చంపాపేటలోని సైదాబాద్ మండల కార్యాలయంలో తహసీల్దార్‌ను శనివారం కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ధ్రువీకరణ పత్రాలు అందజేయడంలో సిబ్బంది అలసత్వం చేయకుండా చూడాలని తహసీల్దార్‌ను కోరారు. తహశీల్దార్‌ను కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు గని, శశికుమార్, లడ్డూపటేల్, శంకర్ నాయక్ ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

చంపాపేట: డివిజన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్థానిక డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడి పేర్కొన్నారు. ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌తో కలిసి యాదగిరినగర్, రాజిరెడ్డినగర్, న్యూపద్మానగర్, కర్మన్‌ఘాట్ పాత బస్తీ, శుభోదయ కాలనీల్లో శనివారం పాదయాత్ర నిర్వహించి సమస్యలను పరిశీలించారు. కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకుడు శ్రీనివాస్ నాయుడు, కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు శ్రీనివాసరావు, మోహన్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి, భూపతిరెడ్డి, నిరంజన్‌రెడ్డి, క్రాంతి, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.